

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 27 | డిసెంబర్ | 2025 | పేజీలు : 20





# పాలక వర్గాల్లో ఆశలు

- పెద్ద పంచాయతీ లకు రూ. 10 లక్షలు
- చిన్న పంచాయతీలకు 5 లక్షలు
- నేరుగా నిధులు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచ్ లు
- ప్రత్యేక నిధులతో పంచాయతీలకు ఆర్థిక భరోసా


**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్:** పెద్ద పంచాయతీ లకు రూ. 10 లక్షలు, చిన్న పంచాయతీ లకు రూ. 5 లక్షల చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన పై పంచాయతీ పాలక వర్గాల్లో ఆశలు రేకెత్తుతున్నాయి.ఆ నిధుల ద్వారా ఆర్థికంగా బాసట లభిస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులతో వీటికి సంబంధం లేదు అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన సర్పంచు ల్లో ఉత్సాహాన్ని నింపింది. ఉమ్మడి జిల్లాల్లో చాలా గ్రామాలు జీరో బ్యాలెన్స్ తో కొట్టు మిట్టాడుతున్నాయి. కనీసం గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు మిగతా 2లో..

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి



2 లో

- కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర నిర్వహణ
- శాశ్వతంగా 200 ఏళ్లు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి...
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- ప్రతి నిర్మాణంలో సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం
- 930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం
- పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క



# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది

- ఎర్రజెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు
- వరంగల్ నగరంలో సిపిఐ శత వార్షికోత్సవాల భారీ ర్యాలీ




5 లో




# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి



తాడ్వాయి డిసెంబర్ 26మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం శుక్రవారం సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి ఆమె వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు.ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆల యాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల





విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట వేస్తున్నాం.. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. పనుల వేగ పంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష.మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి. మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి,పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపతి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలక వర్గాల్లో ఆశలు

మొదటి పేజీ తరువాయి..

ఇచ్చుకోలేని స్థితి ఉంది. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామిలు నెరవేర్చడం , గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేపట్టడానికి ఎలా ముందుకు వెళ్లాలని నిధులు లేక నీరసించిన గ్రామ పంచాయతీ లకు సీఎం రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. స్పెషల్ డెవలప్ మెంట్ నిధులను నేరుగా సర్పంచ్ లకే అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు అడుగులు పడే అవకాశం ఉందని సర్పంచ్ లు వ్యాఖ్యనిస్తున్నారు.

## పాలక వర్గాల్లో ఆశలు...

నిధులు లేక నీరసించిన పంచాయతీలకు సీఎం రేవంత్ రెడ్డి తీపి కబురు అందించడంతో పాలక వర్గాల్లో ఆశలు రేకెత్తుతున్నాయి.ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు జనాభా ప్రా తిపదికన తలసరి రూ. 1,670 చొప్పున 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర సంఘం నిధులు వస్తున్నాయి. స్థిరాస్తి వ్యాపారాలు జరిగే మేజర్ గ్రామ పంచాయతీల్లో మినహా ఇతర చోట్ల పంచాయతీలకు ఆదాయ వనరులు పెద్దగా లేవు. దీంతో ఆవి ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం , స్వచ్ఛ భారత్ పథకాల కింద వచ్చే నిధులను అభివృద్ధి పనులకు , నిర్మాణాలకు వెచ్చిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులతో పంచాయతీల అవసరాలు తీరడం లేదు. పంచాయతీల్లో పనులు పెరిగినా ఆదనపు సిబ్బందిని నియమించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ట్రాక్టర్ రుణాలకు వడ్డీలు కట్టలేని , డిజిల్ కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, నర్సరీలు, మంచి నీటి నిర్వహణ కు నిధుల కొరత ఉంది. పాలక వర్గాల కు ఎన్నికల జాప్యం వల్ల ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ఆర్థిక నిధులు విడుదల కాలేదు. మరో వైపు రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. దీంతో పంచాయతీల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిదులతో పంచాయతీల ఆవసరాలు కొంత మేరకు తీరే అవకాశం ఉందని నూతన సర్పంచ్ లు పేర్కొంటున్నారు

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

### హోరా హోరీగా నెట్ బాల్ పోటీలు

కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నదని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహిస్తున్న నెట్ బాల్ పోటీలు శుక్రవారం హోరా హోరీగా సాగాయి.మహ బూబాబాద్, మహబూబ్ నగర్ జట్లు మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి క్రీడాకారులను జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వేం వాసుదేవ రెడ్డి పరిచయం చేయిం చారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం ప్రత్యేకమైన పాలసీని తీసుకొచ్చి అందరికీ క్రీడలు అందాలని యోచిస్తుందన్నారు. ఈ సందర్భంలో యువత ఎక్కువగా వ్యసనాల కు బానిసౌతున్నదనీ,మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే యు వత భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం యువతకు క్రీడలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను అభినం దించి శుభాకాంక్షలు తెలియజేశా రు. క్రీడాకారుల మ్యాచులు తిలకించా రు. మహబూబాబాద్, మహబూబ్ నగర్ మధ్య జరిగిన మ్యాచుల్లో 19- 12 పాయింట్లతో మహ బూబాబాద్ జిల్లా జట్టు విజయం సాధించింది. ఈ





కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా డైరెక్టర్ రావుల మురళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు ,పరాంకుశం శ్రీహరి, తరాల సుధాకర్, లెంకల సంతోష్ రెడ్డి, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, పిడి కొప్పుల శంకర్, చెడుపల్లి ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ట్రెడిషనల్ విభాగంలో ఫైనల్స్ లో రెండవ రోజు జరిగిన మ్యాచ్ పురుషుల విభాగంలో మహబూ బాబాద్ జట్టు 22 పాయింట్లు సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకాగా,నారాయణపేట 20 పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం గెలుపొందింది.నలగొండ, మహబూబ్ నగర్ ఆరు, ఆరు పాయింట్లు సాధించి ఇరుజట్లు తృతీయ స్థానం దక్కించుకున్నాయి.స్త్రీల విభాగంలో ట్రెడిషనల్ మ్యాచ్ మేడ్చల్ 19 పాయింట్లతో మొదటి స్థానం దైవసం చేసుకోగా, మహబూబ్ నగర్ 16 పాయింట్లో ద్వితీయ స్థానం సాధించింది. రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలు యుక్తంగా నాలుగు నాలుగు పాయింట్లు సాధించి తృతీయ స్థానం దక్కించుకున్నాయి.

# గణప సముద్రం ఆయకట్టు రైతులు సకాలంలో నాట్లు వేసుకోవాలి

**వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రైతులు వ్యవసాయం చేయాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపసముద్రం కోటకాల్వ ద్వారా సాగునీటి విడుదల**



గణపురం రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: గణప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులు సకాలంలో నాట్లు వేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణప సముద్రం సరస్సు కోటకాల్వ ద్వారా ఎమ్మెల్యే అధికారులతో కలిసి సాగు నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రతి వ్యవసాయ సీజన్ లో రైతులు సకాలంలో నాట్లు వేసుకోకపోవడం వల్ల అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. వ్యవసాయ అధికారుల సూచన మేరకు ముందస్తు వరి నాట్లు వేసుకోవడం వల్ల అనుకున్న సమయానికి పంటలు కోతకు వస్తాయని రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. సాగునీటిని పొదుపుగా వాడుకొని సమృద్ధిగా పంటలు పండించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు అనంతరం సరస్సులో పూలు చల్లి నీటిని



విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ తహసిల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ రేపాక రాజేందర్,ఐ బి డిఈఈ సిహెచ్ వరుణ్ ఏఈలు మహేందర్, శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదీనేని అశోక్, నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తాళ్లపెల్లి భాస్కరరావు, బత్తిని శివ శంకర్ గౌడ్, సిరిగినేని బాబురావు సర్పంచులు కావటి రజిత రవీందర్ ఇంజపెల్లి శ్రీనివాస్, పూజారి రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వన దేవతల సన్నిధిలో ఆదివాసి సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ

**తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రవణ్ కుమార్**



తాడ్వాయి డిసెంబర్ 26మేజర్ న్యూస్ సూర్య: మేడారం గద్దెల ప్రాంగణంలో ఆదివాసి తెగల సమ్మేళనం కరపత్రాలను తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీన ఆదివాసి సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణ కోసం,ఆదివాసి తెగల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది.ఈ సమ్మేళనానికి ఆదివాసి ప్రజలు,ఆదివాసి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చందా మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య,సమ్మక్క పూజారి సిద్ధబోయిన సురేందర్,తుడుం దెబ్బ ప్రచార కార్యదర్శి మలకం సమ్మయ్య,తాడ్వాయి మండల అధ్యక్షులు చందా నవీన్,మండల ప్రధాన కార్యదర్శి తాటి సురేష్, మండల ఉపాధ్యక్షులు చర్ప జునేష్,పిట్టల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఉపాధి పథకానికి గాంధీ పేరు తొలగించొద్దు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మహా ముత్తారం డిసెంబర్ 26 మేజర్ ను సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తార మండలం కేంద్రంలో అదివారం ఉదయం 11:00 గంటలకు మహా ముత్తారం మండల కేంద్రం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వ్యతిరేకిస్తూ టీపీసీసీ అధ్యక్షులు ఎంఎల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ ఆదేశాలతో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం కలదు కావున గ్రామ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి పిలుపునిచ్చారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



కాటారం ,డిసెంబర్ 26, మేజర్ సూర్య న్యూస్: మండలంలో ఇటీవల మృతి చెందిన వాళ్ళ కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ప్రమర్శించారు. శుక్రవారం మండలంలోని ఆదివారం పేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుమ్మరి అంకయ్య కుటుంబాన్ని, దామరకుంట గ్రామం లో అనారోగ్యంతో మృతి చెందిన పల్లె బాలరాజు, కనుకుంట్ల పోచయ్య కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జక్కురాకేష్, జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బాసాని రవి, గోనె రాజిరెడ్డి, జిల్లెల శంకర్, డాక్టర్ శ్యాంసుందర్,ఉప్పు సంతోష్ మానెం రాజబాబు, మున్వర్, కొండపర్తి రవి, శ్రీరాముల రజనీకాంత్, రత్న రమేష్ రెడ్డి, దుర్గం రాకేష్, ముంత బాపు, కుమ్మరి సారయ్య,ఆతుకూరి రాజశేకర్, గుండ్లపల్లి రాజు, వేములవాడ రాజబాబు, ఆతుకూరి సమ్మయ్య, , తదితరులు ఉన్నారు.



## ఐనవోలు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే నాగరాజు కు అందజేసిన చైర్మన్, ఈవో, అర్చకులు



హనుమకొండ, డిసెంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుండి 18 వరకు జరగనున్న సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఈవో సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు శుక్రవారం వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దంపతులకు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అనంతరం అర్చకులు వేదమంత్రాల నడుమ ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో ఐనవోలు కాంగ్రెస్ నాయకులు బోలేపల్లి మధుగౌడ్, ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## శుభాకాంక్షలు తెలిపిన చల్లా



పరకాల, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, వార్డు సభ్యులు శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం



### ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ 54 వ డివిజన్ పోచమ్మకుంట ప్రాంతంలో విశ్వ బ్రాహ్మణ మరియు సగర (ఉప్పర) కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన భూ కేటాయింపు పత్రాలను ఆయా కుల సంఘాల పెద్దలకు ఎమ్మెల్యే నాయిని అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా కేటాయించిన స్థలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పోచమ్మకుంట ప్రజలు పార్టీలకు అతీతంగా తనపై నమ్మకంతో ఓటు వేశారని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసానికి తగ్గట్టుగానే అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కమ్యూనిటీ హాల్ల కోసం కేటాయించిన స్థలాలను త్వరితగతిన అభివృద్ధి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే స్థలాన్ని చదును చేయించేందుకు



తన సొంత నిధులు కూడా వినియోగిస్తానని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. కుల సంఘాలకు సొంత భవనాలు ఉంటే సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు సక్రమంగా నిర్వహించుకోవచ్చని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ వర్గానికీ అన్యాయం జరగదని, అభివృద్ధి ఫలాలు అన్ని కులాలు, అన్ని వర్గాలకు చేరేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికంగా పోచమ్మతల్లి ఆలయ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. డివిజన్లో అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధుల నుంచి 15 లక్షలను ఇస్తానని తెలిపారు.కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ, సగర కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం

### ప్రజా ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గణపురం రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మీ పథకం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 75






మంది లబ్ధిదారులకు 75 లక్షల పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కళ్యాణ్ లక్ష్మి పథకం వల్ల పేదింటి ఆడబిడ్డలకు రేవంత్ సర్కార్ అండగా నిలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాత వేం కు జన్మదిన శుభాకాంక్షలు



**చిలువేరు సమ్మయ్య గౌడ్**

**కేసముద్రంకు కొంగు బంగారం**

**అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న వేం కు కృతజ్ఞతలు**

**సమ్మిగౌడ్ చిలువేరు**

కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి సలహాదారులు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేం 66వ పుట్టినరోజు సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని రోలింగ్ హిల్స్ లోని తన నివాసంలో సమ్మయ్య గౌడ్ వేం ను స్వయంగా కలిసి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మనవరాలుతో ఉన్న పేయింటింగును ఆయనకు బహూకరించారు. గత రెండు దశాబ్దాలుగా రేవంత్ రెడ్డి తో సన్నిహితంగా ఉంటూ రాజకీయంగా ఆయన ఎదుగుదలకు కృషి చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా చేసిన వేం నరేందర్ రెడ్డి ప్రస్తుతం సీఎం ముఖ్య సలహా దారులుగా పనిచేస్తూ మహబూబాబాద్ నియోజకవర్గంతో పాటు కేసముద్రం మండల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధుల వరదను పారిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.వేం నరేందర్ రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని సమ్మయ్య గౌడ్ చిలువేరు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా...వేం చేస్తున్న అభవృద్ధి గురించి నాలుగు మాటల్లో.... సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం మండలానికి ఒక వరం... మండల వాసులకు కొంగు బంగారం గా మారి మండలంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు... జిల్లా పటంలో కేసముద్రం ముఖ చిత్రాన్ని మార్చే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను అమలు చేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఒకప్పుడు సాధారణ పట్టణంగా గ్రామ పంచాయతీ కేంద్రంగా ఉన్న కేసముద్రం నేడు అనూహ్య రీతిలో అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తున్నది. మునుపెన్నడు లేని విధంగా కేసముద్రం ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంలో తన మార్కును చూపుతూ అందరి నోళ్ళలో నానుతున్న ఆ వ్యక్తి ఎవరో కాదు మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి. గత రెండు దశాబ్దాలుగా నేటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వెన్నంటి ఉంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేసిన నరేందర్ రెడ్డి నేడు మహబూబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సాధించారు.సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు.ప్రధానంగా కేసముద్రం మండల అభివృద్ధి పట్ల కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.గ్రామ పంచాయతీగా ఉన్న కేసముద్రమును మున్సిపాలిటీగా అభివృద్ధి చేయించడంతోపాటు



ఇక్కడ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి దిశగా దృష్టి సారించి విశాలమైన రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఆసియా ఖండంలోనే అతిపెద్దదిగా ఉన్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను మరింత అభివృద్ధి పరిచే దిశగా సైతం ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. కేసముద్రం మండలంలో ఎన్నో ఏళ్లుగా ఎవరూ తీసుకురాని ఫైర్ స్టేషన్ ను వేం తీసుకురావడం మర్చిపోలేనిది.కేసముద్రం మండలానికి పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని సైతం తీసుకువచ్చారు.. ఇలా ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులతో కేసముద్రం మండలాన్ని ప్రగతి పదంలో నడిపిం చేందుకు నడుం బిగించి భారీ విజన్ తో ముందుకు వెళుతున్న అత్యున్న తమైన విలువలతో కూడిన వేం నరేందర్ రెడ్డి నిజంగా కేసముద్రం మండలానికి కొంగు బంగారమే అని చెప్పక తప్పదు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది

వరంగల్ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపు ప్రపంచ యువత చూస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ భాష్మియా అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మారక్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుండి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్న దని తెలిపారు.భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నూరు సంవత్సరాలు డిసెంబర్ 26 కు పూర్తి చేసుకుంటున్నదని అని తెలిపారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్ని వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి






పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్న దన్నార. అనంతరం వంద సంవత్సరాలు పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.

## వరంగల్ నగరంలో కదం తొక్కిన ఎర్ర దండు..

వరంగల్ నగరంలో జరిగిన సిపిఐ శతవాసికోత్సవాల ముగింపు ర్యాలీలో మహిళలు, పురుషులు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుండె బద్రి, అక్కపెల్లి రమేష్, తోట చంద్రకళ ,బుస్స రవీందర్ ,కందిక చెన్నకేశవులు ,సంఘీ ఏలేందర్ ,అయితే యాకయ్య ,వీరగోని శంకరయ్య ,జిల్లా సమితి సభ్యులు ల్యాదల శరత్ ,ఓర్సు రాజు, తాళ్లపల్లి జాన్ పాల్, సుంకరి భవాని, జన్ను రవి, పరికరాల రమేష్, యాకాద్రమ చారి ,మియాపురం గోవర్ధన చారి, పార్థసారథి, మస్క సుధీర్, చిట్యాల సువర్ణ ,ఆరెల్లి రవి, ఆరెల్లి ప్రభాకర్, నల్లతీగల కుమార్, విజయలక్ష్మి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు



# మహిళల సంక్షేమానికే ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ/కొత్తపల్లిగోరి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మహిళల సంక్షేమానికే ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) అన్నారు. శుక్రవారం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన వివిధ గ్రామాల నుండి ఎంపికైన మొత్తం 60 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.60,06,960 విలువైన చెక్కులను రేగొండ రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలపై వివాహాది ఖర్చుల భారం తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా ఈ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాల్లోని ఆయా గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పల్లె పునాదుల మీదే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ముందున్న ప్రధాన లక్ష్యం

అభివృద్ధితో మమేకం అవ్వడమే సర్పంచుల ముందున్న లక్ష్యం

గ్రామాలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలి

నూతన సర్పంచులను సన్మానించిన మంత్రి సీతక్క



కొత్తగూడ డిసెంబర్ 26 (మేజర్ న్యూస్ ( సూర్య) : కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు.ఈ నేపథ్యంలో మండలంలోనినూతనసర్పంచులను ఉపసర్పంచులను వార్డు సభ్యులను కొత్తగూడ మండల కేంద్రంలో నీ రైతు వేదికలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్వయంగా నూతన ప్రజాప్రతినిధులకు శాలువాలుకప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రజల విశ్వాసంతో బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు పాలకవర్గాల సభ్యులు గ్రామ అభివృద్ధిని ధ్యేయంగా తీసుకుని ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు గ్రామాల పురోగతి రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పల్లెలు బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుందని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ముందున్న ప్రధానా లక్ష్యమని, గ్రామాల అభివృద్ధి లోనే దేశాభివృద్ధి ఉందని పార్టీలకు అతీతంగా ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని, ముఖ్యంగా గిరిజన గూడెంలలో మౌలిక సదుపాయాలు కల్పనా విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దాలి ప్రభుత్వం నుండి అందే నిధులను మార్యదర్శకంగా వినియోగిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి మీ వెనుక నేనుంటాను ప్రభుత్వ సహాయం సహకారాలు ఎప్పుడు ఉంటాయినీ గ్రామ స్వరాజ్యమే



లక్ష్యంగా ప్రజల కష్టాలు తోడుండాలని నూతన ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఉమ్మడి మండలాల కు ఇన్చార్జిలుగా ఉన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య కుసుమాంజలికి, తెలంగాణరాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి కి కొత్తగూడ, గంగారం, మండలాల పార్టీ అధ్యక్షులువజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి మండలాలలోని ముఖ్య నాయకులకు మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,అభివృద్ధిలో మేమంతా బాగ స్వాముల వుతామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజసూర్య, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బాబోయ్ చలి..

వెంకటాపురం మండలంలోవచ్చే

3 రోజులు వాతావరణం ఎలా ఉంటుంది



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 26 సూర్య మెజర్ న్యూస్ : అమ్మో చలి.. స్వెట్టర్లు ఆగడం లేదు. బ్లాంకెట్లు, దుప్పట్లు కప్పుకున్నా.. వణుకు తగ్గట్లేదు. వెంకటాపురం మండలంలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కే పడిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. రెండు వారాలుగా మండలం పై చలి పంజా విసురుతోంది. తీవ్రమైన చలితో పాటు విపరీతంగా కురుస్తోన్న మంచు.. వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఉదయం 8 కాదు కదా.. 10 గంటలైనా బయటకు రాలేని పరిస్థితి. డిసెంబర్ మొదటి నుంచీ చలి తీవ్రత పెరిగింది. మున్ముందు టెంపరేచర్స్ అత్యంత కనిష్టానికి పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వచ్చే 4 రోజులు తెలంగాణ, లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని, జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ములుగు జిల్లా అంటేనే పర్యాటక నిలయం

బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్

పునఃప్రారంభించిన మంత్రి సీతక్క





తాడ్వాయి డిసెంబర్ 26మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా అంటేనే పర్యాటక ప్రాంతా నిలయమని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం పస్ర ,తాడ్వాయి మధ్యలో జలగలంచ వాగులో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యాటక ప్రాంతం బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ పునఃప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ములుగు జిల్లా అంటేనే పర్యాటకులకు నిలయం ములుగు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల్లో బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ఒకటని ఇక్కడ పర్యాటకులకు కనువిందు కలిగించే ప్రదేశాలు సందర్శకులను ఆకర్షించే విధంగా ఉంటాయని పర్యాటకులు బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ను సందర్శించవచ్చని పర్యాటకులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారని బ్లాక్ బెర్రీ లో ఏర్పాటు చేసిన ఉయ్యాల్లో ఊగి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్,అటవీ శాఖ జిల్లా అధికారి రాహుల్ జాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, అటవీశాఖ అధికారి నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన చల్లా



గీసుగొండ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఐక్యతతో గ్రామ అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల వనిత యుగేందర్,వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో చీరల పంపిణీ



నెక్కొండ,డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య):ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నెక్కొండ మండలం పత్తిపాక గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా సామ్య, ఉప సర్పంచ్ పసునూటి యాకయ్య చేతుల మీదుగా చీరల పంపిణీ జరిగింది .సర్పంచ్ లావుడియా సామ్య మాట్లాడుతూ మహిళలకు సమానత్వ భావనను పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెన్నెల గ్రామ సంఘం అధ్యక్షురాలు ఈదునూరి రమ, కార్యదర్శి చాగంటి లింగమ్మ, సీసీ బల్లె కాంతయ్య . వార్డ్ సభ్యులు- లావుడ్య తరుణ్ నాయక్, బానోతు విజేందర్ మరియు ముఖ్య నాయకలు బోడ లక్ష్మణ్, లావుడ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మల్హార్, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన మంథని గణేష్ ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగ విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శుక్రవారం గణేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వగ్రామానికి వచ్చిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి దిశగా అడుగులు

### రుద్రగూడెం గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి

నల్లబెల్లి డిసెంబరు 26 సూర్య మేజర్ న్యూస్ రుద్రగూడెం గ్రామ సర్పంచ్గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మంద సుజాత రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. గత నెల రోజులుగా గ్రామంలోని నల్లాల బాయి వద్ద ఉన్న రెండు బాయ్ మోటార్లు, అలాగే గ్రామ నర్సరీ బోరు మోటారు పనిచేయకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది.సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే సుజాత రాజిరెడ్డి ఈ మూడు బోరు మోటార్లను తక్షణమే రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులను తొలగించారు. అదేవిధంగా చిన్నతండ





వద్ద రిపేర్ చేయాల్సిన గేట్ను సరిచేయించి అక్కడి రైతులకు మరియు పాదచారులకు సౌకర్యం కల్పించారు.గ్రామంలోని ప్రతి సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని వేగంగా పరిష్కరించేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తానని సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చడమే మా ధ్యేయం. గ్రామ అభివృద్ధి, పచ్చదనం పెంపు, ప్రజా సౌకర్యాలు మెరుగుపర్చడమే నా లక్ష్యం, అని ఆమె పేర్కొన్నారు.సర్పంచ్ చొరవతో గ్రామంలో ప్రారంభమైన అభివృద్ధి చర్యలు గ్రామస్తులు సంతోషంగా స్వాగతిస్తున్నారు. స్థానిక నాయకులు, యువత సర్పంచ్కు అభినందనలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్






హనుమకొండ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం ద్వారకసాయి కాలనీ చెందిన పోలీస్ ఇన్స్పెక్టర్ బండి పూర్ణచందర్ కుమారుడు బండి హర్షిత్ చంద్ర దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ లు.అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామానికి చెందిన పంజాల భూపాల్ గౌడ్ కుమారుడు పంజాల చరిత్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో జిల్లా ముందంజ

### సాకారమవుతున్న పేదల కలలు

### క్షేత్ర స్థాయి లో స్పష్టమైన పురోగతి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేద లకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పం తో.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా జిల్లా లో లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల ను వేగవంతం గా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించడం తో నేడు మంజూరైన ప్రతీ ఇళ్ళు నిర్మాణం లో వివిద దశల్లో సాగుతున్నాయి. మంజూరైన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేస్తూ రాష్ట్ర స్థాయి లో జిల్లా ను ప్రధమ స్థానం లో నిలబడేందుకు చేసిన కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళుతున్నట్లు తెలిపారు.ఽనిరుపేద లకు మాత్రమే లబ్ధి చేకూరెలా అర్హులైన వారిని ఎంపిక చేయడం నుండి మెదలు, మంజూరైన ప్రతీ ఇళ్ళు నిర్మాణ దశ లోకి వచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ. చ తప్పకుండ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి పలుమార్లు రివ్యూ లు చేయడం తో పాటు లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యల వల్ల నేడు రాష్ట్ర స్థాయి లో గ్రౌండింగ్ లో జిల్లా ప్రధమ స్థానం లో నిలిచినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేయడం తో పాటు పథకం ప్రారంభించినప్పటి నుండి మండల స్పెషల్ అధికారులను, తహసీల్దార్ లను, సంబంధిత శాఖ అధికారులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన కు పంపడం వల్ల మంజూరైన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యాయి. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టడానికి, ఇందిరమ్మ కమిటీల సహకారం కూడా దోహద పడిందన్నారు. జిల్లా ల్లో రెండు విడత ల్లో 5834 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటి వరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా 33 ఇళ్ళు పూర్తి అయ్యాయి. 4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయి. ప్రభుత్వం చేపట్టే ప్రతీ సంక్షేమ పథకం ప్రతీ గడప కు చేరేలా పక్క కార్యాచరణ రూపొందిస్తూ వివిధ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయడంతో పాటు క్షేత్ర స్థాయి లో కూడా పక్కాగా అమలు అయ్యేందుకు నిరంతర పర్యవేక్షణ మూల కారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో బట్టలు పంపిణీ చేస్తున్న జాన్సన్

### ప్రేయర్ గాస్పెల్ మినిస్ట్రీస్ పేదలకు వృద్ధులకు బట్టలు పంపిణి

### పాస్టర్ జాన్సన్ జంగాల

తొర్రూర్డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): ప్రేయర్ గ్రాస్పెల్ మినిస్ట్రీస్ పాస్టర్ జాన్సన్ జంగాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేకును కట్ చేసి ఏసుక్రీస్తు శాంతి స్వరూపియని ఆయన పుట్టినరోజు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమని మానవుల పాప పరిహారం కోసం ఆయన సిలువపై ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప అన్నారు, తొర్రూర్ లోని పేద ప్రజలకు వృద్ధులకు క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది జరిగింది క్రీస్తు ప్రేమను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో నడుచుకోవాలని ఆయన కోరారు.



# అత్యవసరమైన ప్రతి చోట అభివృద్ధి పనులు

### ఏబిసి కేటగిరిలలో నిధుల మంజూరు

### జనవరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### 60 వ డివిజన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పనులను ఏబీసీ కేటగిరీలలో అత్యవసరం ఉన్న చోట నుంచి తొలి ప్రాధాన్యతగా పనులను చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 60 డివిజన్ లోని టీచర్స్ కాలనీ, వాజ్ పాల్ కాలనీలో రూ.65 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 60 డివిజన్ లలో సుమారు 5 కోట్ల పై చిలుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లకు 50 లక్షల నిధులను కేటాయించిన దాఖలాలు కూడా లేవని అన్నారు. ఇప్పటికే కాలనీలో ప్రధాన సమస్యలుగా ఉన్న రోడ్లను వేయడం జరిగిందన్నారు.రానున్న ఏడాదికాలంలో దాదాపు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మని తెలిపారు. అభివృద్ధి విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వరంగల్ మహా నగరానికి తలమానికంగా ఉండేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను



ముఖ్యమంత్రి చేతుల మీదుగా వచ్చే నెలలో ప్రారంభం జరగనున్నదని తెలిపారు. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలోనే పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మేడరం జాతర దృష్టిలో పెట్టుకుని కాజీపేట ఆర్ ఓ బి పనులను ప్రజా రవాణాకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, కేంద్రం అధీనంలో ఉన్న రైల్వే వారిని కోరడం జరిగిందని పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయ భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి కావచ్చిందని నిర్మాణ పనులను ప్రధాన మంత్రిని కలిసి ఆహ్వానించడానికి ప్రభుత్వం చూస్తుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. తదనంతరం వాజ్ పాల్ కాలనీలోకి అంతర్గత రోడ్లను పరిశీలించారు. స్థానికంగా ఉన్న కే యూ సి ఎంప్లాయ్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ సందర్శించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అభినవ్, మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యక్షులు పున్నం, నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్, యుగేందర్ ,కాలనీ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వేగవంతంగా బుట్టాయిగూడెం అభివృద్ధి పనులు

### ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు వేగవంతం
### బుట్టాయిగూడెం నూతన సర్పంచ్ జాడి రాంబాబు

కన్నాయిగూడెం, డిసెంబర్ 26(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు వేగం అందుకున్నాయి. మంత్రి సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు యువనేత సూర్య అన్న చొరవతో ఇటీవల స్థానిక ఎన్నికల్లో కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన (కాంగ్రెస్ పార్టీ మండలం





ఇంచార్జి) జాడి రాంబాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 8వ వార్డులో ఉన్న పాడుబడిన రోడ్లను డోజర్ (బ్లేడ్ ట్రాక్టర్) సహాయంతో చెట్లను తొలగించడం జరిగిందని తెలిపారు. మేకలు, గొర్రెలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను స్థానిక పశు వుల దావఖానా సిబ్బందితో కలిసి గొర్రెల పెంపకం దారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారులు, కుమ్మరి పెద్ద వెంకటయ్య, కుమ్మరి దుర్గయ్య, బిళ్ళం రాములు, దేవరకొండ సత్యం మరియు బుట్టాయిగూడెం, వార్డు మెంబెర్స్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తాడిచెర్ల లో యువకుని మృతి... పాడె మోసిన సర్పంచ్

### అధైర్య పడవద్దు కష్ట కాలంలో అండగా ఉంటాను
### తాడిచెర్ల నూతన సర్పంచ్ బండి స్వామి



మల్హార్, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన రేపాల శరత్ శుక్రవారం మృతి చెందగ తాడిచెర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నూతన సర్పంచ్ బండి స్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామస్తులకు ఏ కష్టం వచ్చినా కష్ట కాలంలో అండగా ఉంటానని అన్నారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా శరత్ పాడే మోశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సర్పంచ్ హసీనా భవనం సన్మానించిన ఫర్టిలైజర్స్ సంఘం

మహాదేవపూర్ డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: మహదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డ్ మెంబర్ నయుమోద్దీన్ లను మహా దేవపూర్ మండల ఫర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కడార్ల శంకర్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యూనియన్ అధ్యక్షులు కడార్ల శంకర్ నాయకులు వేమునూరి వెంకటరెడ్డి, తడకల క్రాంతి, కొంతం సంపత్ కుమార్, బండారి శేఖర్, బెజ్జని సంపత్, సుంకే రంజిత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొయ్యూరు సర్పంచ్ ఉప సర్పంచ్ కి సన్మానం



మల్హార్, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యుర్ గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ గా ఎన్నికైన కొండ రాజమ్మ, లకావత్ సవేందర్ లను శుక్రవారం కొయ్యుర్ గ్రామంలోని జమామసీద్ లో ముస్లిం సోదరుల ఆద్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు గ్రామ అభివృద్ధిలో క్రియాశీలకంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, ఉపాద్యక్షులు ఎండి హోలీ, ఎండి మున్నా, లతీఫ్, కమిటీ సభ్యులు ఎండి కలీమ్, కమల్, తాజోద్దీన్, సాయక్ బాబా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# హలో ఓసి చలో వరంగల్



## ఓసి సింహగర్జన సభ విజయవంతం చేయాలి

### రెడ్డి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి భూమి రెడ్డి

తాడ్వాయి డిసెంబర్ 25మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో వచ్చే నెల 11న జరుగు ఓసి సింహ గర్జన భారీ మహాసభను విజయవంతం చేయాలని రెడ్డి సంఘము జిల్లా గౌరవ అధ్యక్షులు కొమురెల్లి భూమి రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం తాడ్వాయి మండలం కేంద్రంలో ఓసిల సింహ గర్జన సభ విజయవంతం చేయాలంటూ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఓసి కులస్తులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ హక్కుల సాదన తోపాటు పరిష్కృత సమస్యలను పరిష్కరించుకోవడం కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాలలో గల ఓసి కులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మేడారం, రెడ్డిగూడెం,నార్లాపూర్, తాడ్వాయి,ఇందిరానగర్ తదితర గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రెడ్డి సంఘం మహిళా అధ్యక్షులు రెడ్డి సంధ్యారెడ్డి,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తాడ్వాయి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు యానాల సిద్ది రెడ్డి,ఉపాధ్యక్షులు పిన్నింటి యాదిరెడ్డి , చల్ల రజనీకర్ రెడ్డి,గంట సురోజ్ రెడ్డి ,ఆలేటి జైపాల్ రెడ్డి, ఆలేటి మైపాల్ రెడ్డి,గంట సాయిరెడ్డి,కటుకూరి భాస్కర్ రెడ్డి, జాలపు అనంతరెడ్డి పాల్గొన్నారు.

# అధైర్యపడద్దు...అండగా ఉంటాం - పుట్ట మధుకర్

### ఓటమి గెలుపుకు పునాది అనుకోవాలి

### పలు బాధిత కుటుంబాలను సంబంధించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పలిమెల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని పలు గ్రామాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటనలో భాగంగా శుక్రవారం రోజున ప్రజలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ అధైర్య పడొద్దు అండగా ఉంటామని అన్నారు. మండలం సర్వాయి పేట గ్రామంలో లంగరి రవీందర్ నివాసంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యి స్వార్థ ప్రయోజనాల కోసం నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ క్యాడర్ ధైర్యమే పార్టీకి బలమని, అధైర్యపడద్దు అండగా ఉంటామని, ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు అందుబాటులో ఉండాలే కానీ మనోధైర్యం కోల్పోవద్దని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. మండలానికి చెందిన ఓ నాయకులు పార్టీ మారితే అన్నా మేమున్నాం అంటూ ఈ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని ఏదో కోల్పోయామనే భావన ఉండవద్దని, ఓటమి గెలుపుకు పునాది అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేశారని ఆయన కొనియాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం



చేయడంలో బాగస్వాములం కావాలన్నారు. ప్రజల గుండెల్లో గులాబీ జెండా చెరగని ముద్రలా ఉంటుందని, పరిస్థితుల కారణంగా ప్రజాతీర్పు మారుతుందన్నారు. అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు మనకు అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం మండలం లో ఇటీవల మరణించిన సర్వాయి పేట గ్రామంలోని చేతరాసి సురేష్ మరియు పంకెన గ్రామంలోని సోదారి బక్కయ్య, ఎర్ని ఉషయ్య, కల్వపెల్లి లక్ష్మి ల బాధిత కుటుంబాలని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాస్, పెండ్యాల మనోహర్, అంకారీ ప్రకాష్, తడుకల రమేష్, మాడే సత్యనారాయణ, ఆలం సత్యనారాయణ, క్రిష్టయ్య తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పంచ్ దంపతులకు ఎమ్మార్పీఎస్ నేతల సన్మానం

గణపురం రూరల్, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఎన్నికైన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులను శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ ,వార్డు సభ్యులు తిక్క సంపత్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ లు పాల్గొన్నారు.



## సైబర్ మోసాలపైప్రజలకు అవగాహన కలిగి ఉండాలి

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ



మహదేవపూర్ డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ సెల్ ఫోన్ కాల్స్, లాటరీలు, ఏపీకే, వాట్సప్ లింకులు, కేవైసీ పేరుతో వచ్చే మెసేజ్ నకిలీ బ్యాంక్ కాల్స్ ద్వారా వివిధ పద్ధతుల్లో మోసగాళ్లు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటారని తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియనివారు అనుమానాస్పద లింకులు పంపితే వాటిని తెరవకూడదని సూచించారు. అలాంటి ఫోన్ కాల్ కు ఓటిపి, ఏటీఎం వివరాలు అందించవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలని ప్రజలు తమ చుట్టూ ఉన్నవారికి కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, రెండవ ఎస్సు సాయి శశాంక్, సర్పంచ్ హసీనా భాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డుసభ్యులు నయీమ్,గడ్డంస్వామి, మొగిలి. శేఖర్, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తా



చిట్యాల, డిసెంబర్ 26 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ ను మర్యాద పూర్వకముగా కలిసిశారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పైన చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ నవీన్ పాల్గొన్నారు.

# గోప స్వర్ణోత్సవ వేడుకలకు తరలివెళ్లిన గౌడ సంఘం నేతలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:గోపా స్వర్ణోత్సవ వేడుకలకు గౌడ సంఘ నేతలు శుక్రవారం తరలి వెళ్లారు. గౌడ్ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర స్థాయి 50 ఏళ్ల గోల్డెన్ జూబ్లీ మహాసభలు హైదరాబాద్లో ఘనంగా ప్రారంభమయ్యాయిఈ చారిత్రాత్మక వేడుకలకు భూపాలపల్లి వరంగల్ జిల్లాల నుండి పలువురు ప్రముఖులు, ఉద్యోగ సంఘం నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఈ వేడుకలకు భూపాలపల్లి నుండి గోపా జిల్లా అధ్యక్షులు బుర్ర సునీత రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి చంద్రమౌళి గౌడ్, వరంగల్ నుండి పులి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. వీరితో పాటు భూపాలపల్లి గౌడ ఉద్యోగుల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ వేముల సదానందం గౌడ్ (ప్రధాన కార్యదర్శి, భూపాలపల్లి గౌడ ఉద్యోగుల సంఘం)డాక్టర్ రాజబాబు గౌడ్ సంఘం నాయకులు డి వై ఎస్ ఓ చిర్ర రఘు గౌడ్, బుర్ర సునీత గౌడ్ బుర్ర కుమారస్వామి గౌడ్ బాలాగోని రమేష్ గౌడ్ఏరుకొండ రఘు గౌడ్ మపెసరు నాగరాజు గౌడ్ సంఘం బలోపేతానికి గౌడ వృత్తిదారుల సంక్షేమం కోసం గత 50 ఏళ్లుగా 'గోపా' చేస్తున్న కృషిని ఈ సందర్భంగా



వారు కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ అధికారులను, మేధావులను ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణిస్తూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

## సీఐ దగ్గు మల్లేష్

చిట్యాల, డిసెంబర్ 26 మేజర్ న్యూస్: పాఠశాల స్థాయి నుంచి చదువుపై విద్యార్థులు రాణిస్తూ నేటి డిజిటల్ యుగం లో జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన పెంచుకొని ప్రజలకు అప్రమత్తం చేస్తూ సమాజానికి ఉపయోగపడాలని స్థానిక సీఐ దగ్గు మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, విద్యా ప్రాముఖ్యతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత వలన మంచి చెడులు ఉన్నాయని మంచిని గ్రహించి చెడుకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థినులు ఇతర వ్యాపకాలకు లోను కాకుండా చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని కోరారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసం లేదా వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే 1930 నంబర్కు ఫిర్యాదు చేయాలని, గోల్డెన్ అవర్లో స్పందిస్తే త్వరితగతిన న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ



కార్యక్రమంలో మూడవ ఎస్సై ఈశ్వరయ్య, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, సురేష్, టీచర్స్ శాంత శ్రీ,, దివ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహా ముత్తారం డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ని నర్సింగాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో, జెడ్ పి రోడ్డు నరసింగాపూర్ నుండి పాత రేగుల గూడెం, వరకు, 2.30 కోట్ల రోడ్డు మార్గాలు, మొదటి హామీగా నిధులు మంజూరు చేపించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకుకృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మహా ముత్తారం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, మహా ముత్తారం మండలాన్ని అభివృద్ధి దిశగా అడుగులు వెలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు మహా ముత్తారం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో మహా ముత్తారం, మండలాన్ని మరింత అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు..

# గోదావరి రోడ్డుకు నిధులుమంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



మహాదేవపూర్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: గోదావరి వైపు ఉన్న పంట పొలాలకు వెళ్లే రైతుల ఇబ్బందుల ను దృష్టిలో పెట్టుకొని వారికి రహదారి సౌకర్యం కోసంమహాదేవపూర్ నుండి గోదావరి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కడార్ల నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే గోదావరి వైపు ఉన్న పంట పొలాలకు వెళ్లే రైతులు నానా ఇబ్బందులు పడేవారని వారి అవస్థలను దృష్టిలో పెట్టుకున్న మంత్రి శ్రీధర్ బాబు వెంటనే మహాదేవపూర్ ఫకీర్ వాడనుండి గోదావరి వైపునకు మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓసీల సింహగర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

## తెలంగాణ ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

వెంకటాపురం, డిసెంబర్ 26, సూర్య మెజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓసీసామాజిక వర్గంలో అగ్రకులాలతోపాటు పేద కుటుంబా లు కూడా ఉన్నాయని, అయినప్పటికీ ఇప్పటివరకు సరైన రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో ఓసి వర్గం వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి వర్గంలోని పేదలకు రిజర్వేషన్లలో పెంపు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 11 ఆదివారం సాయంత్రం 3 గంటలకు హనుమకొండ లోని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న 'ఓసీల సింహగర్జన' భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా, వెంకటాపురం మండల ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని కరపత్రాన్ని విడుదల చేశారు.




## జనవరి 18 వ తారీఖున ఖమ్మంలో జరగబోయే

# భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్న పార్టీ దిమ్మ వద్ద జెండా ఆవిష్కరణ సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పార్టీ పుట్టి 100 సంవత్సరాలు గడిచిన పేద ప్రజలలో చెక్కుచెదరఖండ ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు జనవరి 18 వ తారీఖున ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక సోదరులను అన్ని ప్రజాసంఘాల నాయకులను సానుభూతిపరుల్ను అభిమానులను కోరారు ఇదే సందర్భంగా మహిళలు ఎర్ర చీరలు ధరించి పురుషులు ఎర్ర చొక్కా ధరించి అధిక సంఖ్యలో హాజరై ఈ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరడం జరిగింది ఇదే సందర్భంగా సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు వారికి తోచిన సహాయం అందించాలని మా కార్యకర్తలు తమ ఇళ్ల వద్దకు వచ్చి విరాళాలు సేకరిస్తారని అందుకు మీరు స్పందించి కమ్యూనిస్టులకు మీకు తోచిన సహాయం అందించాలని కోరినారు పేదలకు అన్యాయం ఎదిరించేది కమ్యూనిస్టు పార్టీ అని పార్టీలను ఆశీర్వదిస్తారని ఈ సందర్భంగా




అందరికీ మనవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోపాల్గొన్న నాయకులు మండల కార్యదర్శి కట్ల రాజు ఆనారాయణ బొల్లె నరసింహారావు అ ప్పాల సత్యం సిహెచ్ లక్ష్మీనారాయణ మహిళా కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ

గణపురం రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ అన్నారు. శుక్రవారం నగరంపల్లి గ్రామంలో గొర్రెలు మేకల మందలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నగరంపల్లి గ్రామ సర్పంచ్ కోడారి హైమావతి – ధనుంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు మేకలకు ప్రతి సంవత్సరం మూడుసార్లు నట్టల నివారణ మందు త్రాగించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల వల్ల గొర్రెలు మేకలలో నట్టలను సమూలంగా నిర్మూలన జరుగుతుందని అదేవిధంగా జీవాలలో పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవులు కురుమలు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.






## ఆడబిడ్డలకు వరం

# కళ్యాణ లక్ష్మి పథకం

### ప్రజా ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




గణపురం రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 75 మంది లబ్ధిదారులకు 75 లక్షల పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కళ్యాణ్ లక్ష్మి పథకం వల్ల పేదింటి ఆడబిడ్డలకు రేవంత్ సర్కార్ అండగా నిలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు విజయంతం చేయాలి

### టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు - తాటికాయల కుమార్

### జిల్లా కార్యాలయంలో గోడపత్రికలు ఆవిష్కరణ

వరంగల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): టి.ఎస్.యూటిఫ్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశాలు ఈ నెల 28,29న జనగామలో జరుగు తున్న సందర్భంగా దానికి సంబంధించిన గోడపత్రికను గురువారం టీఎస్ యుటిఎఫ్ వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యాలయం,హంటర్ రోడ్ వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిణామాలు,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ,ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం,మౌలిక సదుపాయాలు కల్పించడం అదే విధంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సదస్సులో,విస్తృత సమావేశాల్లో చర్చించి ఒక నివేదికను సమర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ రాష్ట్ర విద్యా సదస్సుకి వక్తలుగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్,నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాజీ ఆర్టిఐ కమిషనర్ మాడభూషి శ్రీధర్ హాజరవుతున్నారని, ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర




రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పంచాయితీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరవుతారని తెలిపారు.కావున ఈ సదస్సులో వరంగల్ జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుజన్ ప్రసాదరావు,జిల్లా కోశాధికారి ఎస్ ఏ రవూఫ్, కుటుంబ సంక్షేమ నిధి వరంగల్ జిల్లా కన్వీనర్ టివి సత్యనారాయణ,కె జి బి వి వరంగల్ జిల్లా కన్వీనర్ టి రేణుక,వి నరసింహారావు,సి హెచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు గొప్పవి

## - దోపిడి పై ప్రజలను పోరాట వీరులుగా మలిచిన కమ్యూనిస్టులు

## - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు ఉడుగుల రాములు



దంతాలపల్లి,డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల పై సాగుతున్న దోపిడీ పీడనలను ఎదిరించే వీరులుగా పేదలను తయారుచేసిన కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు గొప్పవని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు ఉడుగుల రాములు అన్నారు.శుక్రవారం భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందరరేగా పెద్దాముప్పారం గ్రామంలో పార్టీ గద్దె పై సిపిఐ ఎంల్ మాస్ లైన్ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటం,భూస్వాములు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఆ సమాన త్యాగాలతో మహోన్నత పోరాటాలు చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. భారతదేశంలో నేడు పెట్టుబడిదారులు, భూస్వామ్య అవశేషాలు పీడిత ప్రజలను విభజిస్తూ దోచుకుంటున్న నేపథ్యం ఉందని అన్నారు.వ్యవసాయ,పారిశ్రామిక రంగాలను వాటి మీద ఆధారపడి జీవిస్తున్న కోటాను కోట్ల మంది ప్రజల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల పార్లమెంటులో ఆమోదించిన వ్యవసాయ రంగానికి ఉరి తాళ్లు బిగించే చట్టాలను, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. నూతన లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తూ బహుళజాతి కంపెనీల లాభాల కోసం ఈ నూతన చట్టాలు తెచ్చారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో గోరంగా విఫలమైనారని ఆరోపించారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను సమీక్షించుకొని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నూతన పోరాట ఎత్తుగడలను రూపొందించాలని కోరారు.కార్యక్రమంలో కొమ్మన బోయిన వెంకన్న, దూదిమెట్ల లింగయ్య,సిగ్గం యాకయ్య,మధు, వెంకన్న,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య జిల్లా అర్చక సంఘం ఎన్నిక

## - రాష్ట్ర కమిటీ సభ్యులుగా పోలంపల్లి రమణ శర్మ





దంతాలపల్లి డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయంలో జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘ జిల్లా అధ్యక్షులు కృష్ణ మాచార్య ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా లింగోజు వెంకటేశ్వరాచారి, ఉపాధ్యక్షులు వేణుగోపాలచార్యులు,ప్రధాన కార్యదర్శి చక్రాధారచార్యులు, ప్రచారకార్యదర్శి వరదాచార్యులు,కోశాధికారి శ్రీనివాసచారి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రఘురామ్ శర్మ,సాయి,గౌరవ సలహాదారులు కృష్ణ మా చార్యులు, విఎల్ఎన్ చార్యులు,సంపత్ కుమారచార్యులు,శేష బట్టర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొలంపల్లి రమణ శర్మ,సత్య శీను శర్మ,రాదు సాదులను ఎన్ను కున్నారు. పోలంపల్లి రమణ శర్మ మాట్లాడుతూ జిల్లా దూపదీప నైవేద్య అర్చక సంఘ పెద్దలకు డిడిఎన్ మిత్రులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.డిడిఎన్ అధ్యక్షులు కృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల సమస్యలను పరిష్కరించడానికి,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# ఆగాపేట సర్పంచ్ కొత్త యాకయ్యకి ఘన సన్మానం



దంతాలపల్లి,డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని ఆగాపేట గ్రామ నూతన సర్పంచ్ కొత్త యాకయ్యను శుక్రవారం ఆయన స్వగృహంలో చిన్ననాటి పాఠశాలలో చదువుకున్న మిత్రులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడాలని మిత్రులు ఆకాంక్షించారు.సర్పంచ్ కొత్త యాకయ్య మాట్లాడుతూ మిత్రుల ప్రోత్బలం,గ్రామ ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని అన్నారు.మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో మిత్రులు రమేష్ రెడ్డి, యాకూబ అలీ,యశ్వంత్,శ్రీధర్,మదార్,కోటేష్,రామ్మూర్తి,లచ్చిరాం పాల్గొన్నారు.

# దంతాలపల్లి సర్పంచ్ పొన్నోటి బాలాజీ కి ఘన సన్మానం



దంతాలపల్లి,డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి గ్రామ నూతన సర్పంచ్ పొన్నోటి బాలాజీని శుక్రవారం ఆయన స్వగృహంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,కుమ్మరికుంట్ల గ్రామ న్యూభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మిట్టకోల సత్యనారాయణ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడాలని మిత్రులు ఆకాంక్షించారు.సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ మిత్రుల సలహాలు,గ్రామ ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని అన్నారు.మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో మిత్రులు ప్రవీణ్, మురళి, ఉమేష్, రామ్మూర్తి, యాకయ్య, లక్ష్మణ్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





నెల్లికుదురు డిసెంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులైనటువంటి వేం నరేందర్ రెడ్డిజన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోబాణాసంచా కాల్చి,స్థానిక విశ్రాంతి భవనంలోమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోబ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుఎదల్లయాదవ రెడ్డి కేక్ కట్ చేసిజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలోఎమ్మెల్యేగా ఉండి మహబూబాబాద్ నుండి అనేక అభివృద్ధి పనులు సాధించిప్రజలకు అండగా ఉన్నారని,ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధికి తనదైన శైలిలో దిశా నిర్దేశం చేస్తూన్నారనిఅన్నారు.వారు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఉన్నత స్థానాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, వలబోజు వెంకటేశ్వర్లు,మండల నాయకులుఆకుతోటసతీష్,సర్పంచ్ లు పులి వెంకన్న, కుమ్మరి కుంట్ల మౌనేందర్, మహిళ నాయకులు హెచ్ అలివేలు, గుగులోతు భారతి,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,నూతన సర్పంచులు ఉన్నారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





ఇనుగుర్తి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):సీఎం రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కూరెల్లి సతీష్ మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నం అవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి నిండు నూరేళ్లు సంపూర? ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మన ప్రాంతంలో పుట్టి, ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడుగా ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమం అనంతరం వృద్ధులకు మరియు చిన్న పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు తమ్మడపల్లి కుమార్,నరేష్, ముదిరెడ్డి కళావతి, నూనవత్ భద్రు, నరేష్ రేణుక,భూక్య చిన్ని, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, కొట్టం మహేందర్, గుజ్జునూరి బాబురావు, గంజి శ్రీనివాస్ రెడ్డి, మలిశెట్టి శ్యామ్, సతీష్, సలీం, ప్రశాంత్, నరేష్, వెంకన్న, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని వైద్యులు, వైద్య సిబ్బంది

## - ఇబ్బందులు పడుతున్న రోగులు
## - కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ





దేవరుప్పుల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సమయపాలన పాటించడం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఉదయం 9:00 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన వైద్య సేవలు శుక్రవారం దాదాపు మధ్యాహ్నం సమయమైనా వైద్య అధికారులు, సిబ్బంది లేక రోగులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అధిక సంఖ్యలో వైద్యం కోసం రాగా వైద్యులు సమయానికి రాక రోగులు ఇబ్బందులు పడ్డారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు ఇద్దరు ఉన్నా సమయానికి ఒక్కరూ కూడా రోగులకు వైద్య సేవల కొరకు రాక గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఆసుపత్రిలో నెలకొందని పలువురు వాపోయారు. ఎంత ఎదురుచూసిన డాక్టర్ వద్ద చూపించుకునే అవకాశం రాని రోగులు సిబ్బందిని అడిగిన డాక్టర్ వచ్చినప్పుడు చూపించుకోవాలని ఎప్పుడు వచ్చేది తెలియదని లేకుంటే జిల్లా ఆస్పత్రికి వెళ్లాలని రోగులకు సూచిస్తున్నారు. జ్వరాల సీజనల్ కావడంతో ఎక్కువగా ప్రభుత్వ దవాఖాన సేవలపైనే ఆధార పడుతుండగా సమయానికి వైద్యులు రాక ప్రైవేట్ వైద్యానికి వెళ్లాల్సి పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ జబ్బులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంటాయి కానీ కీలకమైన మందులు అందుబాటులో ఉండవని రోగుల వైపు ఆరోపణలు ఉన్నాయి. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు. రోగులు ప్రతి చిన్న జబ్బుకు కూడా జిల్లా ఆస్పత్రికి వెళ్లాలంటే వెళ్లలేక మండలంలో ఉన్న ఆర్.ఎం.పిలే నయమని వెనదిరిగిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైద్యులు.. వైద్య సిబ్బంది సమయపాలన పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు పదేపదే కోరుతున్నారు.

## నెల్లుట్ల గ్రామంలో మరణించిన కాంగ్రెస్ కార్యకర్తల,కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### – మండల అద్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ







లింగాలఘణపురం డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యాడ సిద్ధమ్మ, కొయ్యడ లింగయ్య, అనారోగ్యం తో మరణించడంతో ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకత్వం పరామర్శించి. గ్రామంలో వరుస మరణాలు సంభవించడం పట్ల వారు తీవ్ర దిగ్గ్రారేతిని వ్యక్తం చేశారు. ఈ సందరరేగా కాంగ్రెస్ నాయకులు మ ృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, వార్డ్ సభ్యులు బత్తిని వేణు గౌడ్ ,వేల్పుల శోభ రాణి చెంద్రం, సందీప్, నల్ల అజయ్, బొజ్జం సునీత ప్రభాకర్, సీనియర్ నాయకులుకొయ్యడ రాంచంద్రం, కొయ్యడ రామలింగం,జెగ్గం ఆనంద్, కుర్రేముల్ల రమేష్ ,కొత్త కొండ గోవర్ధన్, యెనగందుల భాస్కర్,మోటే వీరాస్వామి, జిగురు ఉపేందర్, మాటూరి రాజు, గొరిగే మల్లేష్, కొమ్మరాజుల గణేష్, కొయ్యడ చిన్న సోమయ్య,కొయ్యడ ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు కుటుంబానికి పరామర్శ

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు మాత ృమూర్తి బండారి బీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి బీరమ్మ చిత్రపటానికి పూలమాల వేసే నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపారు. బీరమ్మ మ ృతి కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ జనార్ధన్ మానుపాటి వెంకటేష్ పానుగంటి కృుష? వార్డు సభ్యులు గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కవి జోగు అంజయ్య మాతృమూర్తి మృతి,పరామర్శించిన కవులు కళాకారులు





లింగాలఘణపురం డిసెంబరు 26 మేజర్ న్యూస్ (సూర్య) : జరసం వ్యవస్థాపకుల్లో ఒకరు, కవి జోగు అంజయ్య మాతృమూర్తి, వడ్డిచర్ల గ్రామ మొదటి సర్పంచ్ జోగు రాజయ్య సతీమణి జోగు రాజమ్మ ఇటీవల మ ృతి చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం లింగాలఘనపురం మండలం వడ్డిచర్ల గ్రామంలో అంజయ్యను కవులు కళాకారులు పరామర్శించారు. ఈ సందరరేగా రాజమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక భాగస్వామ్య సాహితి సంస్థలు జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష, కవి హ ృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరా చారి, అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనర్సింహచారి, వర్కింగ్ కమిటీ మెంబర్ తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బారాస నూతన సర్పంచులను సన్మానించిన మండల బారాస నాయకులు





గూడూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలో బారాస పార్టీ బలపరిచి విజయం సాధించిన నూతన సర్పంచుల కు మండల బారసా అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజు మండలంలోని బారసా కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సర్పంచుల సన్మాన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ జడ్పిటిసి మహమ్మద్ ఖాసిం బారస రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ బరాస పార్టీ నుండి పోటీ చేసి ఘన విజయం సాధించిన సర్పంచులకు ఉపసర్పంచులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని పార్టీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ప్రతి ఒక్క సర్పంచ్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ ఉప ఉప సర్పంచ్లను శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కోఆప్షన్స్ సభ్యులు ఎండి రహీం బారసా సీనియర్ నాయకులు కటార్ సింగ్, కె వేణుమాధవ్, నూకల సురేందర్, చిదురు వెంకన్న, నరసింహ, బారాస నూతన సర్పంచులు ఉప సర్పంచ్లు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా ముందంజ

## - సాకర మవుతున్న పేదల కలలు
## - క్షేత్ర స్థాయి లో స్పష్టమైన పురోగతి
## - చిటూర్ గ్రామంలో పర్యటన
## - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



లింగాలఘణపురం డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం చిటూర్ గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పూర్తైన, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పం తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది.ఈ పథకం ద్వారా జిల్లా లో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్ల ను వేగవంతంగా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించడం తో నేడు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణం లో వివిద దశల్లో సాగుతున్నాయి.మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేస్తూ రాష్ట్ర స్థాయి లో జిల్లా ను ప్రథమ స్థానం లో నిలబడేందుకు చేసిన కృషి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళ్ళాము నిరుపేదలకు మాత్రమే లబ్ది చేకూరెలా అర్హులైన వారిని ఎంపిక చేయడం నుండి మెదలు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణ దశ లోకి వచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండ అమలు చేశాము.ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి పలుమార్లు రివ్యూ లు చేయడం తో పాటు లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యల వల్ల నేడు రాష్ట్ర స్థాయి లో గ్రౌండింగ్ లో జిల్లా ప్రథమ స్థానం లో నిలబడింది.నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేయడం తో పాటు పథకం ప్రారంభించినప్పటి నుండి మండల స్పెషల్ అధికారులను, తహసీల్దార్ లను, సంబంధిత శాఖ అధికారులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన కు పంపడం వల్ల మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం గా అయ్యాయి ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టడానికి, ఇందిరమ్మ కమిటీల సహకారం కూడా దోహద పడిందన్నారు.జిల్లా ల్లో రెండు విడతల్లో 5834 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటివరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా 33 ఇళ్ళు పూర్తి అయ్యాయి.4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయి.ప్రభుత్వం చేపట్టే ప్రతీ సంక్షేమ పథకం ప్రతీ గడప కు చేరేలా పక్క కార్యాచరణ రూపొందిస్తూ వివిధ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయడంతో పాటు క్షేత్ర స్థాయి లో కూడా పక్కాగా అమలు అయ్యేందుకు నిరంతర పర్యవేక్షణ మూల కారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. లింగాలఘనపురం ఎమ్మార్వో రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్‌ని సన్మానించిన ముస్లిం పెద్దలు





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 26. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట మేజర్ గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా ప్రవీణ్ నాయక్ విజయం సాధించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన ప్రవీణ్ నాయక్ ని కొత్తపేట గంధంపల్లి మజీద్ కమిటీ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హుస్సేన్ ఖాన్, హైమద్, పాషా, నామాల పాడు పాషా,బాబా,కలిముద్దీన్ పాషా, కొత్తగూడెం పాషా, ముకుందపురం రంజాన్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొని,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని,గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంజాన్ ఖాన్, ఇస్మాయిల్,అబ్బాస్,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

## - ఆర్థిక సహాయం అందజేత
## - సర్పంచ్ బర్ల గణేష్



లింగాలఘణపురం డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : చిటూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నివాసి బొయిని నర్సయ్య అనారోగ్యం కారణంగా మరణించడం పట్ల గ్రామ సర్పంచ్ బర్ల గణేష్, మాజీ ఎంపీటీసీ మధు తీవ్ర దిగ్రారేతిని వ్యక్తం చేశారు.ఈరోజు మృతుని నివాసానికి వెళ్లిన సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సర్పంచ్ తన వంతు సహాయంగా రూ. 5000 /- రూ నగదును తక్షణ ఆర్థిక సహాయం కింద కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నకీర్త మల్లయ్య, ఉప సర్పంచ్ ఎడబోయిన ఎల్లయ్య, మాజీ వార్డ్ సభ్యులు ఐలేని మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, పసుల శ్రీనివాస్, ఏదునుకంటి మహేందర్, బోయిని మల్లేష్, చిలుపురం సోమరాజు, జాన్ పాషా, పసుల ప్రభాకర్, బర్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాకు నిండా నూరేండ్లు...!

## - ప్రపంచ కార్మికులారా ఏకంకండి..!
## - సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 26. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కలింగరెడ్డి జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో జరిగిన మహాసభలో దాదాపు 500 మంది ప్రజా ప్రతినిధులు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారని అన్నారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం ముంబైలో ఉండాలని నిర?యించి సింగార వేలు అధ్యక్షునిగా,ఆజాద్ సాహిని ఉపాధ్యక్షుడిగా,ఎస్వి.ఘాటే, జానకి ప్రసాద్,భాగారే హాట్ లను ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. బొంబాయి, కలకత్తా, కాన్పూర్,మద్రాస్,లాహోర్ లను ప్రొవిన్షియల్ కేంద్రాలుగా చేశారు. నాటినుండి నేటిదాకా వందేళ్ళ చరిత్రలో వేలాది ప్రజాపోరాటాల్లో తనదైన కీలకపాత్ర పోషిస్తున్న సిపిఐ పార్టీ లక్షలాదిమందికి తన పోరాట ఫలాలను అందించింది.భవిష్యత్తులోనూ అందిస్తుందని అన్నారు.శత వసంతాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ ఎర్రజెండా,మానవ మనుగడ ఉన్నంతకాలం ఉన్నత ఆశయాలతో రెప..రెపలాడుతునే ఉండాలని.., పీడిత,బడుగు బలహీన వర్గాలకు.. అండగా బాధాతప్త హృదయాలకు భరోసానిచ్చే నీడలా సిపిఐ పార్టీ ఎగురవేసిన ఎర్రజెండా కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగరబోయిన రాజు,నాదెండ్ల పద్మ, మందనపు రాజు,బోడ కాంతి,గుగులోత్ రవి,నంద, పద్మ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు ఎమ్మెల్యే సన్మానం

- గెలిచిన వారికి మరింత బాధ్యత ..
- ఓడిన వారు ఓటమిని సమీక్షా చేసుకొని పార్టీ ని ముందుకు నడిపించండి.
- ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 26. మండలంలో 29 గ్రామపంచాయతీలలో సుమారుగా 13 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని గెలిచిన వారికి మరింత బాధ్యత పెరుగుతుందని ఓడిన వారు అధైర్య పడకుండా ఎక్కడ మిస్ అయ్యామా అనేది చూసుకొని కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కోదండరామ ఫంక్షన్ హాలులో సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందిన వారికీ సన్మాన కార్యక్రమానికి బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి గెలిచిన వారిని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత విస్తరించాలని అనేక సంక్షేమ పథకాలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రజల ఆధారాభిమానాలు పొందలేక పోతున్నామని కార్యకర్తలు దీనిని నివ ృత్తి చేసుకొని పాత కొత్త తేడా లేకుండా సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం పనిచేయాలని కార్యకర్తలకు, సర్పంచులకు సూచించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒకటి రెండు పంచాయతీలలో రెబల్ అభ్యర్థులకు ప్రచారం చేసి ఏదో గొప్ప విజయం సాధించామని అనుకుంటే పొరపాటని, శత్రువులు ఎప్పుడూ మన వెంటే ఉంటారని వారిని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు..కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ అని అన్నారు.సిపిఐ సిపిఎం పార్టీ సపోర్టు ఉన్న మనకు ఎందుకు ఎక్కువ సర్పంచ్ సీట్లు గెలుచుకోలేకపోయమో ఓసారి నాయకులు గుర్తు చేసుకోవాలని ఆయా గ్రామాలలో రైతులను, స్థానికులను కలిసి రాష్ట్ర సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. ఇప్పటికైనా కార్యకర్తలు నాయకుల మధ్య సమన్వయం లేకుండా రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో గెలుపొంది మండలాన్ని అభివ ృద్ధి పరచుకోవాలని,పార్టీ తరపున గెలిచిన మన ప్రజాప్రతినిధులు ఉంటేనే అభివ ృద్ధి సాధ్యమని లేకపోతే అభివ ృద్ధి కుంటుపడుతుందని అన్నారు.మండలంలో ప్రధానంగా వ్యవసాయం జీవనాధారంగా ఉన్న నేపథ్యంలో బయ్యారం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా కానీ దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా గాని నీరు అందించాలని ద ృఢ సంకల్పంతో మేము ఉంటే కొంతమంది గిట్టని వారు నాపై ఆరోపణలు చేస్తున్నారని దీనిని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కంటే బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పదవులు అనుకున్న స్థాయిలో గెల్చుకోలేకపోయామని నిరుత్సాహం వ్యక్తం చేశారు.నాపైనే దుష్ప్రచారం చేస్తే మండల అభివ ృద్ధి ఎలా సాధ్యమని అన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,ఇతర మౌలిక వసతులు కావాలంటే మన పార్టీ ఉంటేనే గ్రామాల్లో అభివ ృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,బాలాజీ పేట సర్పంచ్ మాలోత్ పార్వతి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి, వెంకటపతి, చెరుకుపల్లి నర్సయ్య,ఇతర గ్రామ సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఓసి సింహ గర్జనను విజయవంతం చేయండి

### ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి





హసన్ పర్తి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య). జాతీయ స్థాయిలో ఓసిలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, మొదటి నుండి అగ్ర కుల పేదలకు అన్ని రంగాల్లో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, హక్కుల సాధనకై జనవరి 11 న ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభ ద్వారా ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ కాల పరిమితి 5 సంవత్సరాలకు పెంచాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యా, మరియు ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈ డబ్ల్యూ ఎస్ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలని, ఈ డబ్ల్యూఎస్ వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనే డిమాండ్లతో జనవరి 11న నిర్వహించే సభకు రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కమ్మ, వెలమ సోదరులు తరలిరావాలని ఓసీ జేఏసి అధ్యక్షుడు పిలుపునిచ్చారు.ఈ రోజు బాలాజీ గార్డెన్స్ లో వీసం సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సన్నాహక సమావేశానికి, గోడ పత్రిక ఆవిష్కరణకు ఓసి జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్, ఓసి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అర్జుల. కిషన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చకిలం. రాజేశ్వర్ రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ఓసి కులాల ప్రతినిధులు సుధీర్, శంకర్, భీష్మనాథం, మాధవ శంకర్, శ్యామ్ సుందర్, చంద్ర శేఖర్, రవిందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లారెడ్డి, మధుకర్ రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, సరోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,దేవేందర్ రెడ్డి, పార్థసారథి, క ృష?మూర్తి, డాక్టర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా శీతంపేట సర్పంచ్ మేక రమ్య భగవాన్ రెడ్డి,కేశవపూర్ సర్పంచ్ మోత్కుపల్లి శ్రీకాంత్ రెడ్డి ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించారు.

## ఎస్ఐ సృజన్ కుమార్‌ను కలిసిన నూతన సర్పంచ్ భానోత్ మహేందర్ నాయక్



దేవరుప్పుల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నల్లకుంట తండా గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భానోత్ మహేందర్ నాయక్ శుక్రవారం తన గ్రామ నాయకులతో స్థానిక ఎస్ఐ స ృజన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా గ్రామంలోని శాంతి భద్రతలు, ప్రజల సమస్యలు, రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి పోలీస్ శాఖ సహకారం వంటి అంశాలపై నూతన సర్పంచ్ భానోత్ మహేందర్ నాయక్ ఎస్ఐ తో సుదీరంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ వారు గ్రామపంచాయతీ సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ సందరరేగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధికి పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తామని శాంతి భద్రతల పరిరక్షణలో గ్రామ ప్రజలు కూడా భాగస్వాములుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భానోత్ రవి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భానోత్ మంగ్య నాయక్ రెడ్యానాయక్ భానోత్ సురేష్ నాయక్ నరేష్ నాయక్ పాల్గొన్నారు.

సూర్య
శనివారం 27 డిసెంబర్ 2025

# దోపిడి రహిత సమాజమే సిపిఐ లక్ష్యం..

## సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి..




**కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):** దోపిడి రహిత,అంతరాలు లేని సమాజమే సిపిఐ లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు.సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జ్యోతిరావు పూలే సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం విజయ సారథి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించింది అన్నారు. బ్రిటిష్ పాలకుల నుంచి భారత దేశాన్ని విముక్తి చేయుటకు విదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం చేసి అనేక త్యాగాలు కుట్ర కేసులను ఎదుర్కొందన్నారు. కార్మికుల హక్కులు కావాలని,విద్య,వైద్యం అందుబాటులో ఉండాలని,ఉపాధి అవకాశాలు కావాలని పోరాటం చేసింది సిపిఐ అని కొనియాడారు. భారత దేశంలో హైదరా బాద్ సంస్థానం విలీనం సందర్భంగా జరిగిన పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన చరిత్ర ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఎదురు ఉండదనే ఉద్దేశంతోనే మోదీ ప్రభుత్వం పోరాట ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తుందని విజయ సారధి పేర్కొన్నారు. మతోన్మాదాన్ని రెచ్చ కొడుతూ, ఆర్థిక,రాజకీయ అరాచకాలకు కేంద్ర బిజెపి సర్కార్ పాల్పడుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కొనసాగితే భవిష్యత్తులో కార్మిక, రైతు, యువజన వ్యతిరేక చర్యలు మరింత ఉధృతం అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మేమే నిజమైన దేశభక్తులమని చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు దారాదత్తం చేయడమే దేశభక్తా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్,మంద భాస్కర్ పూజరి రవి,మడత నారాయణ, చొప్పరి వెంకటయ్య, నలమాస వీర స్వామి, కరుణాకర్, దాసరి సాయిలు, రాజ బోయిన శ్రీను, మంచాల శ్రీను, తాటికాయల యాకయ్య,రాజు, మంగి సురేష్, జన్ను రాజేందర్, బిక్షపతి సోమ్ల,నరముల యాకయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్లైనా రెపరెపలాడుతున్న ఎర్రజెండా: ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి, డిసెంబర్ 26(మేజర్ న్యూస్ సూర్య):** సిపిఐ పార్టీ 100 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం సిపిఐ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు, సమరాలు, త్యాగాలు చేసిందని అన్నారు. అమరుల రక్తంతో తడిసిన ఎర్రజెండా వందేళ్లైనా రెపరెపలాడుతూనే ఉందన్నారు. జనవరి 26న ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతవసంతాల మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు 45 దేశాల కమ్యూనిస్టు నాయకులు, లౌకికవాదులు, వామపక్ష నేతలు హాజరవుతారని తెలిపారు. ఐదు లక్షల మందితో జరగనున్న ఈ శత వసంతాల సభను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, రాగుల తిరుపతి, నడిగోటి సుధాకర్, పిట్టల రమేష్, ఆరెపల్లి కొమరయ్య, రావుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు డ్రెస్ కోడ్, కిట్ అందజేతచిన్నమడూర్ సర్పంచ్ మైదం జోగేశ్వర్

**దేవరుప్పుల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీసీ హాస్టల్ విద్యార్థులకు సాఫ్ట్ బాల్ క్రీడారంగంపై అవగాహన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ జనరల్ సెక్రటరీ భగత్ చిన్నమడూర్ బీసీ హాస్టల్ వార్డెన్ పూర్ణచందర్ రవికుమార్ కోచ్ రాజు కెమిడీ చంద్రశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నమడూర్ గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో ప్రతిభ చాటుకోవాలని క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలు మెదక్ జిల్లాలో జరుగుతున్న సందర్భంగా జనగామ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 24, 25, 26 తేదీలలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ క్రీడా క్యాంపులో పాల్గొన్న విద్యార్థులందరికీ డ్రెస్ కోడ్ తో పాటు కిట్ బహుమతిగా అందజేసి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని సర్పంచ్ మైదం జోగేశ్వర్ సూచించారు.

# యాదగిరి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ

**జనగామ టౌన్ డిసెంబర్ 26మేజర్ న్యూస్**

సూర్యజనగామ జిల్లా ఎర్ర గొల్లపాడు మండలంలోని గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం సొసైటీ సభ్యులు గంగూరబోయిన యాదగిరి అనారోగ్యంతో మరణించగా యాదగిరి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానంద ముదిరాజ్ ఈ కార్యక్రమంలో ఉప్పరి రాజు చొప్పరి రాజు గంగరబోయిన శంకర్ గంగారబోయిన చంద్రమౌళి పెట్టబోయిన కుమారు పెట్టబోయిన రాజు నిమ్మల రమేష్ తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు



# ఏఎస్ పి పండరి చేతన్ నితిన్, ఐపీఎస్ వార్షిక తనిఖీ ను పోలీస్ స్టేషన్ లో విజయవంతంగా నిర్వహించారు

**జనగామ టౌన్ డిసెంబర్ 26మేజర్ న్యూస్**



జనగామ పోలీస్ స్టేషన్‌లో జనగామ ఏఎస్ పి పండరి చేతన్ నితిన్, ఐపీఎస్ వార్షిక తనిఖీ ను విజయవంతంగా నిర్వహించారు.వార్షిక తనిఖీ భాగంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క కిట్ మెయింటెనెన్స్, నీట్ టర్న్ఔట్, విధి నిర్వహణలో క్రమశిక్షణ మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, కేసు డైరీలు, సీడీ ఫైళ్లు, వివిధ రిజిస్టర్లు మరియు ఇతర అధికారిక దస్తావేజులను సవివరంగా తనిఖీ చేయడం జరిగింది.తనిఖీ సమయంలో ఏఎస్ పి కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల స్థితిగతులు, దర్యాప్తు పురోగతి, రికార్డుల అప్డేట్ విధానం, స్టేషన్ పరిశుభ్రత, అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా మరియు సమయపాలనతో దర్యాప్తు పూర్తిచేయాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.అదేవిధంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి, ఫిర్యాదుదారులకు సకాలంలో న్యాయం అందేలా చూడాలి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, ప్రజా శాంతిభద్రతలు మరియు లా అండ్ ఆర్డర్ అంశాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ పి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.వార్షిక తనిఖీ ముగింపులో స్టేషన్ మొత్తం పనితీరుపై ఏఎస్ పి సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పని చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని ప్రోత్సహించారు.



# కొత్తపేట గ్రామపంచాయతీని సందర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ 26. గంధంపల్లి - కొత్తపేట గ్రామపంచాయతీని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు.అందులో భాగంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ గ్రామ పరిధిలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఆసమస్యల పరిష్కారానికి పల శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.నూతన సర్పంచ్ ప్రవీణ్ నాయక్‌ని సన్మానించిన జాటోత్ హుస్సేన్ నాయక్.బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ కి నూతన సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ గంధంపల్లి కొత్తపేట గ్రామ పంచాయతీకి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారితో మాట్లాడుతూ గ్రామానికి రావలసిన కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల చేయించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి క ృషి చేయాలని కోరారు. బయ్యారం మండల కేంద్రంలో శ్రీ కోదండరామ స్వామి ఫంక్షన్ హాల్ జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ని పాలకవర్గాన్ని సన్మానించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సహకరించిన టిడిపి మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు ని సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు బొమ్మకంటి రాంబాబు,చల్ల సురేష్, బోడా కృష,ఎస్కే ఇస్మాయిల్ పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

## - కేసు నమోదు చేసిన ఎస్ఐ తిరుపతి






బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 26. మండలంలోని కోటగడ్డ గ్రామానికి చెందిన కాంట్రాక్టు విద్యుత్ విలేజ్ వర్కర్ ఊకే వెంకటేశ్వర్లు (48)ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో శుక్రవారం మ ృతి చెందాడు.కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలో కాచనపల్లి గ్రామంలోని ఓ రైతుల తమ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు పరీక్షించేందుకు వెళ్లి, విద్యుత్ ప్రసారం కావటంతో ప్రమాదవశత్తు ప్రమాదానికి గురై మ ృతి చేసినట్లు స్థానికులు తెలిపారు.దీనితో ఆ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.మ ృతుడు గత 15 సంవత్సరాల నుండి విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మ ృతుడి వార్త తెలుసుకొన్న విద్యుత్ శాఖ ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మ ృతుని బంధువులు పిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో మానవతా సేవా కార్యక్రమం

## - సంస్థ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న కుమార్



లింగాలఘనపూర్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారులో గత కొన్ని సంవత్సరాలుగా కాగితాలు ఏరుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబాల పిల్లలు శీతకాలంలో తీవ్ర చలికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ స్పందించింది.ఈ విషయాన్ని హైదరాబాద్, వివేక్‌నగర్, చిక్కడపల్లి ప్రాంతంలో గోకుల్ కిరణం షాప్ నిర్వహిస్తున్న ప్రొప్రైటర్ పద్మాలయ గోవర్ధన్-హేమాలికి తెలియజేయగా, వారు వెంటనే స్పందించి 30 మంది పిల్లలకు విలువైన బెడ్‌షీట్లు అందజేశారు. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఆ బెడ్‌షీట్లను అరటి పండ్లను పిల్లలకు పంపిణీ చేశారు.ఈ సందరరేగా సంస్థ అధ్యక్షులు శ్రీ పెద్దపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, "స్థిర నివాసం లేక, చిన్న చిన్న గుడిసెల్లో కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది.చలికాలంలో పిల్లలకు కప్పుకోవడానికి సరైన వస్త్రాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న పిల్లలకు ఎవరి వంతు సహాయం వారు చేయడానికి ముందుకు రావాలి" అని విజ్ఞప్తి చేశారు.అలాగే, ఇలాంటి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆర్థిక సహాయం, పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగులు వంటి అవసరమైన వస్తువులు అందించాలనుకునే వారు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ 9533211544 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు వల్లూరి ఉపేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన భర్త అరెస్ట్

## - ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్



ఆత్మకూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): కట్టుకున్న భార్య గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన భర్త సంఘటన హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిందని ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంద అనూష నుంచి హత్యాయత్నం, వేధింపులపై ఫిర్యాదు అందుకున్నామని ఆత్మకూరు సీఐ తెలిపారు . సంఘటన లో తీవ్ర గాయాల అయిన అనూష ను ఆస్పత్రి లో చేరారని అన్నారు.సంఘటనా స్థలాన్ని క్లూస్ టీం ద్వారా పరిశీలించిన ట్లు వెల్లడించారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి విచారించామని చెప్పారు.మంద రవి ఒప్పు కున్నారని ఈ మేరకు నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు .అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్టు చేసి రిమాండ్ చేశా మని అన్నారు. తదుపరి న్యాయస్థానంలో హాజరు పరుచనున్నట్లు ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ తెలిపారు

# శివుడికి అంకితం రామేశ్వరము



హనుమకొండ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య,తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధ క్షేత్రం అయిన రామేశ్వరం ఆలయం చార్ ధామ్లలో ఒకటి మరియు శివుడి 12 జ్యోతిర్లింగాలలో ఒకటిగా నిలుస్తుందని కేడీసీ 1993 96 మిత్ర బ ృందం కోశాధికారి లింగం పల్లి నర్సింగ రావు అన్నారు అరుణాచలం యాత్రలో భాగంగా నాలుగవ రోజు ప్రాత కాల సమయాన స్పటిక లింగ దర్శనం చేశారు .అనంతరం నర్సింగ రావు మాట్లాడుతూ రామనాథ స్వామి ఆలయం శివుడికి అంకితం చేయబడినదని ఆలయంలో పొడవైన ప్రాకారాలు చాలా ప్రసిద్ధి పొందినవి అన్నారు. శ్రీరాముడు లంకకు వెళ్లేందుకు ఇక్కడి నుంచి సేతువు నిర్మించారని అందరూ విశ్వసిస్తారని తెలిపారు. ఆలయ పరిసరాల్లో పవిత్ర జల కుండాలు ఉన్నాయని వీటిలో స్నానం చేయడం పుణ్యంగా భావిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రామేశ్వరం ఆలయమును దర్శించుకుని ముక్తిని పొందాలని తెలిపారు కార్యక్రమంలో సంఘం అధ్యక్షులుబి శేషు కుమార్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ సంగేమ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ భాను ప్రసాద్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కళ్యెం వెంకట్ రెడ్డి, సభ్యులు కడారి భద్రయ్య, నవీన్ రెడ్డి, రమేష్ ,వెంకటేశ్వర్లు, లీలన్ కుమార్ , బాబురావు ,కామిడి సతీష్ రెడ్డి ,కుంభం తిరుపతి రెడ్డి ,బిక్షపతి మరియు గోలి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి చేస్తున్న అభివృద్దే విజయాలకు సోపానాలు

## - యూత్ కాంగ్రెస్ ముందుండి ఎంపీటీసీ జడ్పిటిసిలను గెలిపించుకోవాలి

## - పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



ఆత్మకూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల నియోజకవర్గం లో టిఆర్ఎస్ నేతలు అవినీతి అక్రమాలు దాడులు దౌర్జన్యాల తో విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివ ృద్ధిని చూసి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు పట్టం కట్టారని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యకర్తలకు నాయకులకే అందాయని విమర్శించారు. పరకాల నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కబ్జాలు చేసుకొని పట్టాలు చేయించుకున్నారని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి అవినీతిని ప్రజలకు తెలియజేయాలని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు . జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ పై ఉందని ఆయన అన్నారు. పరకాల నియోజక వర్గములో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయం ప్రతి గడపగడపకు తెలియజేయాలి అన్నారు. గత పది సంవత్సరాలు ప్రజలు నరకయాతన అనుభవించారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో స్వేఛగా ఆనందంగా జీవిస్తున్నారన్నారు. గతంలో దోచుకున్న అవినీతి డబ్బును విచ్చలవిడిగా ఓట్ల కోసం ఖర్చు చేస్తున్న విషయం ప్రజలకు తెలియజేస్తే బీఆర్ఎస్ కు డిపాజిట్ రాకుండా పోతుందన్నారు. నీతి నిజాయితీపరులను ఎన్నికల్లో గెలిపించుకుంటే మీకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న విషయం ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల పై ఉందన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ లో గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సర్పంచ్ గుండాల క్రాంతి,మౌలా,మంద శ్యామ్,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మేకల అనిల్ యాదవ్, ఎండీ ఉస్మాన్,అచ్చ వర్ష,ప్రధాన కార్యదర్శి శ్రీరామ్,కొక్కరకొండ రాజు,నడికూడ మండల అధ్యక్షులు అప్పం కుమారస్వామి, సిలువేరు రాజు,పిట్టల రాజ్ కుమార్ ప్రవీణ్, శ్రీకాంత్,ఖాసీం, కరీం,శివ వివిధ మండలాల కమిటీ సభ్యులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కొడకండ్ల గ్రామ నూతన సర్పంచ్ దూలం మమత-సతీష్‌ని సన్మానించిన మాల కమ్యూనిటీ



కొడకండ్ల,డిసెంబర్26మేజర్ న్యూస్ (సూర్య) శుక్రవారం కొడకండ్ల మండలం కేంద్రంలో నిర్వహించిన మాల కమ్యూనిటీ హాల్లో ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం నూతన గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మీరు నాపై నమ్మకం ఉంచి నన్ను ఆశీర్వదించి గేలిపించినందుకు, మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి సహకారంతో గ్రామ అభివ ృద్ధికి పాటుపడుతూ, మీకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొడకండ్ల గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ శన్న ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న వార్డు మెంబర్,కోమ్ము,సరోజన కుల సంఘ నాయకులు జక్కుల ప్రభాకర్,కురిమీల్ల సంజీవరావు, జవ్వాజి జ్ఞాననందం,కట్ట నరసింహ, జవ్వాజి దేవదానం,జవ్వాజి ప్రవీణ్, ఏషమల్ల దేవయ్య,గోల్లపెల్లి యాకన్న, గంట భాస్కర్, జవ్వాజి స్కైలబ్,గొల్లపల్లి దేవేందర్, మొకిరాల వెంకన్న, జవ్వాజి బాబు, బీరకాయల మహేష్,కట్ట సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతో మరణాలు తగ్గుతాయి

### - సర్పంచ్ మాచర్ల కుమారస్వామి



భీమదేవరపల్లి, డిసెంబర్ 26(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండల కేంద్రంలో శుక్రవారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందరరేగా పశు వైద్యాధికారిని డాక్టర్ మాలతి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 2,839 గొర్రెలు, మేకలకు నట్టల మందును ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. నట్టల నివారణతో పశువులు ఆరోగ్యంగా పెరిగి, మరణాలు తగ్గుతాయని సర్పంచ్ కుమారస్వామి అన్నారు. తద్వారా గొర్రెలు, మేకల పెంపకదారులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పూరు గ్రామ సర్పంచ్ కుమారస్వామి, పలువురు వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





కొడకండ్ల,డిసెంబర్26మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలం పాకాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర సోమిరెడ్డితల్లి కర్ర సుశీలమ్మ గురువారం రాత్రి అనారోగ్యంతో మ ృతిచెందగా వారి మ ృతి దేహాన్ని సందర్శించి పూలమాలవేసి శుక్రవారం మండలం పార్టీ అధ్యక్షుడు లిసిందే రామోజీ, మాజీ జీసీసీ చెర్మన్ అభిమాన్ గాంధీ నాయిక్, మాజీ మార్కెట్ చెర్మన్ పేరం రాము , ఎఫ్ ఎస్ సి ఎస్ మాజీ వైస్ చేర్మెన్ మేటి సోమరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ,నాయకులు చెంచు రాజిరెడ్డి, బాకీ ప్రేమ్ కుమార్,దేశగాని సతీష్ గౌడ్,టీ శోభన్ గౌడ్, యువజన నాయకులుఎడెల్లి రణధీర్,గ్రామ పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నిత్యవసరాల సరుకుల పంపిణీ





తరిగొప్పుల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బండ లక్ష్మి మరియు మంచినీళ్ల చంద్రయ్య బుధవారం రోజున అనారోగ్యంతో మ ృతి చెందారు. వారి కుటుంబాలకు రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగం అనూప్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది ఈ సందరరేగా అధ్యక్షుడు బొగం అనూప్ మాట్లాడుతూ, మన గ్రామంలో ఎవరికైనా కష్టం వస్తే రెయిన్బో యూత్ అసోసియేషన్ ముందుండి సహాయం చేయడం మా బాధ్యత. ఈ రెండు కుటుంబాలు ఎదుర్కొంటున్న బాధ చాలా బాధాకరం. ఇలాంటి ఆపద సమయంలో ప్రజలందరూ ఆపదలో ఉన్న కుటుంబాలను విలు అయినంత వరకు సాయం చెయ్యాలి వేడుకున్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అంకం రాజు, అక్తర్ పాల్గొన్నారు.

## నూతన 2వ వార్డు సభ్యులు వేల్పుల అలేఖ్య ఉమేష్‌లకు అభినందనలు

### - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన వేల్పుల అలేఖ్య ఉమేష్ లు నూతన 2వ వార్డు సభ్యులుగా ఎన్నికైన సందరరేగా శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలువగా అలేఖ్య ఉమేష్ లను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా తమ గ్రామాభివ ృద్ధికి తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డిలను కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జనగామ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోటకూరి పాండుక ృష? గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్ జక్కుల గంగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ను మూసివేయాలి

- నల్లబెల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో
- సీఐ సాయి రమణ హామీతో రాస్తారోకో విరమించిన కాంగ్రెస్ నేతలు



నల్లబెల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య,నల్లబెల్లి మండల కేంద్రంలోని రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ కారణంగా కస్తూర్బా గురుకుల విద్యార్థులు, రామాలయం గుడికి వచ్చే భక్తులు దుమ్ము-ధూళితో అనేక రోగాల బారిన పడుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన రహదారిపై రాస్తారోక నిర్వహించారు.గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా అనుమతులు తీసుకుని జనావాసాల మధ్య ఈ ప్లాంట్‌ను నడుపుతున్నారని మహేష్ ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాంట్ వల్ల విద్యార్థుల భవిష్యత్‌తో పాటు ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు.రాస్తారోక కారణంగా రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దుగ్గొండి సీఐ సాయి రమణ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ నేతలు నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో కోలా లింగయ్య, మేకల మోహన్, గాజు బిక్షపతి, కన్నెబోయిన సురేష్, బత్తిని హరీష్, పరికి పవన్, త్యాగరాజు, కోడూరి సిద్ధు, పోలేటి కిషోర్, కుక్కమూడి నాగరాజు, దండు సునీల్, కుక్కమూడి సుమన్, పోడేటి కిరణ్, భాస్కర్, పవన్, పల్లికొండ రవి, మాసంపెల్లి ప్రభాకర్, నాగేల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- వేంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మురళి నాయక్
- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు,అభివృద్ధి ప్రదాత, అనుక్షణం ప్రజల కోసం పరితపించే నాయకులు, మనసున్న మారాజు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కేసముద్రం మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.వేం నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మార్కెట్ ఆవరణలో జరుగుతున్న నెట్ బాల్ టోర్నమెంట్ కు హాజరైన క్రీడాకారులకు అల్లం నాగేశ్వరరావు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ ఎంపీపీలు కదిరే సురేందర్, భూక్య మల్సూర్ నాయక్, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, నాయకులు వేం వాసు దేవ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు,ఎండీ ఆయుబ్ ఖాన్,ఓలం రమేష్,చింతకుంట్ల యాదగిరి,వీరన్న,తరాల వీరేష్ యాదవ్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కొంతం స్వరూప,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,బానోత్ బాలు నాయక్, పరాంకుశం శ్రీహరి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,రషీద్ ఖాన్,మూల భూలోక్ రెడ్డి, కల్వల సర్పంచ్ వేల్పుల సుజాత,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,మిట్టగడుపుల యాకుబ్,సట్ల శ్రీనివాస్, కట్టయ్య, మల్లయ్య, రాము,సామ సుధాకర్ రెడ్డి, యాకుబ్,నరేటి కొమరయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బనిశెట్టి వెంకటేష్,తరాల సుధాకర్, ఎండీ తాజోద్దీన్, పోకల శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ రఫీ, రాపోలు శ్రీనివాస్,సక్రాం నాయక్, కళ్ళెం శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బనిశెట్టి లోకేష్, గంధసిరి శ్రావణ్, తోట అఖిల్, భూక్యా అరుణ్,ముజ్జు షేక్,పాల ముకేష్,హరి కృష్ణ, ఎండీ సమీర్,బానోత్ అభి, రంగా,వెంకన్న, గోపాల్ రెడ్డి, కంకల కొమరయ్య, కొల్లూరు శ్రీనివాస్, పుల్లా రెడ్డి, ప్రేమ,చీర వీరస్వామి, బధ్య,సముద్రాల మహేష్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# హోటల్ అశోక వసంతోత్సవాలు

- ఆతిథ్య రంగంలో 40 ఏళ్ల విశిష్ట సేవల సంబరాలు
- ఈనెల 31 వరకు 10 శాతం డిస్కౌంట్



హనుమకొండ, డిసెంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య, ట్రైసిటీ నడిబొడ్డున ఉన్న హోటల్ అశోకా ఇప్పుడు 40 ఏళ్ల వసంతోత్సవాలు జరుపుకుంటోంది.. ఓరుగల్లు సంస్కృతి సంప్రదాయాలతో అతిథి సేవలో హోటల్ అశోకా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. దేశాధినేతలు, ప్రధానులు, పలువురు ముఖ్యమంత్రులు, మంత్రులు ఉన్నతాధికారులు.. రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక మంది ఈ హోటల్‌లో ఆతిథ్యం పొందినట్లు అశోకా యాజమాన్యం పేర్కొంది. పరిశుభ్రతే పరమావదిగా, రుచి శుచికరమైన భోజనం, విలాసవంతమైన గదులకు చిరునామా హోటల్ అశోకా అని ఓరుగల్లు ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు, ఆలయాలు దర్శించుకోవాలంటే.. హనుమకొండకు రావాల్సిందేనని.. హోటల్ అశోకా ఆతిథ్యం పొందాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 16 నుండి 31 వ తేదీ వరకు రూమ్ బుకింగ్, ఫుడ్, లిక్కర్లపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



భీమదేవరపల్లి, డిసెంబర్ 26(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా మోడరన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ 12 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% క్రీడాకారులు రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యా రంగంలోనూ ముందుండి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ మోడరన్ కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎదగాలని తెలిపారు. ఎక్కడ ఉన్నా క్రమశిక్షణను అలవర్చుకుని క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్, జిల్లా కోశాధికారి సాతూరి చంటి, సహాయ కార్యదర్శులు చాగంటి వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో బీఆర్‌యస్ సర్పంచ్ ,వార్డు మెంబర్లకు సన్మానం



ఆత్మకూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని ఆత్మకూరు,లింగమడుగు పల్లె,గ్రామాల్లో బారాస పార్టీ నుండి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో విజయం సాధించిన సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార్ ,మాజీ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి ,మండల సమన్వయ సభ్యులు సావూ రే రాజేశ్వరరావు, పాపని రూపా దేవి ,గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, ఆత్మకూరు వార్డు సభ్యులు పార్శ రవీందర్, కట్కూరి విజేందర్ రెడ్డి ,ఉప సర్పంచ్ భాష బోయిన పైడి, మంద విజయ ,రాచమల్ల నరేందర్ ,కొంపెల్లి రవీందర్, గంట రాహుల్ రెడ్డి, తనుగుల సునీత ఆగ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ కమిటీ,ముఖ్యనాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.